# జమీన్‌రైతు

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి: 59 సంచిక: 44
4-11-1988
నెల్లూరు
శుక్రవారం
14 పేజీలు రూపాయి

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు — మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి




## ఇంతలో ఎంతమార్పు!

(హైదరాబాదు వృత్తాంతం)

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సారధ్య బాధ్యతను ప్రధాని రాజీవ్ గాంధీ శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డికి అప్పగించారు. ఆరునెలల క్రితం చేసిన వెంగళరావు రాజీనామాను ఆమోదించిన తొమ్మిదిరోజుల తర్వాత, 29 తేది సాయంత్రం ఈ శుభ వార్తను శ్రీ గులాం నబి ఆజాద్ పత్రికల వారికి విన్పించారు.

ఈ నియామకంతో ఆరేళ్ళుగా జనార్దన రెడ్డి జీవితాన్ని కప్పివేసిన గ్రహణం వదలిపోయింది. రాజకీయంగా ఆయన పునర్వికాసానికి పునఃప్రాభవానికి అవకాశం కల్గింది.

రాష్ట్ర రాజకీయాలు, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ 'క్రాస్‌రోడ్' లో నిలబడి వున్న సంధి సమయంలో జరిగిన మార్పు ఇది. తెలుగుదేశం అన్నా ఎన్టీరామారావు అన్నా పడిచచ్చే అభిమానం ప్రదర్శిస్తుండిన సామాన్యులు, మహిళలలో సైతం ఇటీవల కొంతకాలంగా మార్పు కన్పిస్తూంది. వారూ ఆలోచనలో పడిపోయారు. తెలుగుదేశంపట్ల విముఖత కాంగ్రెస్‌పట్ల అనుకూలత పెరుగుతున్నాయి. ఎన్టీ రామారావుకు పెట్టని కోటలుగావున్న తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో సైతం ఈ మార్పు స్పష్టంగా ద్యోతకమౌతున్నది. మొదటి నుంచి ఎన్టీఆర్ అంటే అయిష్టత కనబరుస్తూ వచ్చిన మధ్యతరగతి ప్రజానీకం, విద్యావంతులు, నగరవాసులలో వరుసబెట్టి వస్తున్న హైకోర్టుతీర్పులు, అవి చేసిన ఆరోపణల ఫలితంగా మరీ వ్యతిరేక భావం ప్రబలిపోతున్నది.

ఈ మారిన పరిస్థితులలో, సంధి సమయంలో జరిగిన పి సి సి నేత మార్పు సహజంగానే కాంగ్రెస్ వాదులందరిలో ఉత్సుకతను, ఆసక్తిని కల్గించింది. అందువల్లనే ఈ పదవికోసం రాష్ట్రంలోని ప్రతి కాంగ్రెస్ వర్గమూ విశ్వప్రయత్నం చేసింది. కేంద్రంలోని ఆంధ్ర మంత్రులు ఇద్దరూ తమవారికి ఇప్పించడంకోసం శత విధాల యత్నించారు. వివిధ వర్గాలు ఢిల్లీలో తమ బలప్రదర్శనలు చేశాయి. అయినా రాజీవ్‌గాంధీ వాటన్నింటినీ ప్రక్కకునెట్టి జనార్దనరెడ్డిపై ఆ బృహత్తర బాధ్యతను మోపాడు.

**వారంతిరిగేసరికి రాజశేఖర్ రెడ్డివంటి 'శత్రువులు' స్నేహితులైపోయారు. పి. వి., శివశంకరాదులు ప్రసన్నులైనారు; పి సి సి అధ్యక్షుడుగా జనార్దన రెడ్డి కాంగ్రెస్‌కు కొత్త వూపు తెస్తున్నాడు!**




వర్గాలకతీతంగా కాంగ్రెస్ శ్రేయస్సును కాంక్షించే ప్రతి కాంగ్రెస్ వాదీ

—కొనవ 8వ పేజీలో


**NELCO BLUE DIAMOND**

సొగసైనది, సాటిలేనిది

నెల్కో బ్లూ డైమండ్

దీంతో మీకు రంగుల్లో సర్వోత్తమ దర్శనం.
అంచేత మీకుదగ్గర్లోవున్న మా నెల్కో ఆథరైజ్డ్ డీలరు

వినా ఎలక్ట్రానిక్స్

దగ్గరకువెళ్ళి చూడండి. మీకళ్లు చెప్పేదాన్నే నమ్మండి.



A TATA PRODUCT
NELCO
BLUE DIAMOND

- 3 Years guarantee on picture tube
- 3 Speaker system with 5 watt acoustic out put.
- Full screen zoom & remote facility with flashing indicator.

దీన్ని మించినది మీరుకావాలన్నా దొరకదు.

అధీకృత డీలరు:

వినా ఎలక్ట్రానిక్స్

(అశోక్ హోటల్ ఎదుట)

ట్రంకురోడ్డు - నెల్లూరు.





## అభినందనలు

నా శ్రేయోభిలాషి, మిత్రుడు

### శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డిగారు

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎంపికైన శుభసందర్భంలో వారిని మనసారా అభినందిస్తున్నాను.

వారు పదవికి క్రొంగ్రొత్త మెరుగులు దిద్దగలరని, దానిస్థాయినే పెంచగలరని, వారి సారథ్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ పూర్వపు వైభవాన్ని తిరిగి పొందగలదని, రానున్న సార్వత్రిక ఎన్నికలలో విజయదుందుభి మ్రోగించగలదని, ఈ పదవి వారి రాజకీయ ప్రయాణంలో ఒక మజిలీ మాత్రమేనని, వారికి ఉజ్వల భవిష్యత్తు కలగాలని ఆశిస్తున్నాను.

పి.వి. రమణారెడ్డి, కన్వీనర్
నెల్లూరుజిల్లా కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్

# అభినందనలు



మా రాజకీయ గురువు, మా నాయకుడు

## శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డిగారు

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా

నియమితులైన శుభసందర్భంలో

నా హృదయపూర్వక శుభాకాంక్షలు



**తలమంచి సిద్దారెడ్డి**

కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు

గూడూరు మండలం, నెల్లూరుజిల్లా

# విధేయతఓర్పులకు, వినమ్రత జతకాదగిన సమయమిదే!

విధేయత, ఓర్పు- ఈ సుగుణద్వయమే జనార్దనరెడ్డికి రాజకీయ ప్రాభవాన్ని పునః ప్రసాదించాయి. ఆరేళ్ళ గ్రహణం నుంచి విముక్తి ప్రసాదించాయి. సాధారణ పరిస్థితులలో పి సి సి అధ్యక్షత చెప్పుకోదగిన పదవికాదు. జనార్దనరెడ్డి విషయంలో మాత్రం అది ఉత్తమోత్తమ పురస్కారం.

ఆరేళ్ళ క్రితం తనకు అసెంబ్లీ టికెట్ దక్కించుకోలేని అవమానం ఎదుర్కొన్నారు జనార్దనరెడ్డి; ఈరోజు తన సంతకంతో, తన చేతిమీదుగా 300 మందికి టిక్కెట్లు ప్రసాదించే గౌరవం పొందారు. ఒకపార్టీని, ఒకనాయకత్వాన్ని నమ్ముకొని, ఆటుపోట్లు ఎన్ని ఎదురైనా విశ్వాసపూరితంగా పని చేసే రాజకీయవాదికి ఇంతకంటే ఆనందం ఏముంటుంది?

అయితే జనార్దనరెడ్డి పి సి సి అధ్యక్షుడయ్యారన్న వార్త విని సంతోషపడిన వారికంటే, సంతోషం నటించిన వారికంటే, ఉక్రోషంతో ఉడికిపోయినవారే ఎక్కువ. నెల్లూరు జిల్లాలోనేకాదు-రాష్ట్రమంతటా కూడా ఆయన మేలు కోరేవారు వందల్లో వుంటే, కీడు కాంక్షించేవారు వేలల్లో వుంటారు. ఈ వేలల్లో ముప్పాతిక భాగం మందికి జనార్దనరెడ్డితో వ్యక్తిగత పరిచయం కూడా వుండదు. అయినా ఆయనంటే అసూయ, అకారణ ద్వేషం! ఆయన మీద వ్యాపింపచేసినన్ని అపోహలు, అపార్థాలు రాష్ట్రంలో మరే రాజకీయవాది పైన చేసివుండరు. జనార్దనరెడ్డి పిసిసి అధ్యక్షుడైనాడని చెప్తే 'ఆయన పార్టీని ఉద్ధరిస్తాడంటే మేము నమ్ముతామా' అన్నాడట కడప రాజశేఖరరెడ్డి. జనార్దనరెడ్డికీ, రాజశేఖరరెడ్డికి అభిప్రాయభేదాలు వుంటే వుండవచ్చుగాని, వైరం వుండడానికి ఆస్కారంలేదు. అయినా ఆయనకు పదవి వచ్చిందంటే ఈయనకు ఎక్కడలేని ఉక్రోషం ముంచుకొనివచ్చింది. రాష్ట్రంలో ఇటువంటి రాజశేఖరరెడ్డిలు వందలు, వేలు! ఎందుకీ పరిస్థితి?

## జనార్దనరెడ్డికి నా సలహా

జనార్దనరెడ్డిలో ఎంత ఓర్పువుందో; నాయకత్వంపట్ల ఎంత విధేయతవుందో; తనను నమ్మినవారిపైన, తన మేలుకోరే వారిపైన ఎంత అభిమానంవుందో-తనను వ్యతిరేకించేవారిపై అంత అసహనంవుంది. నిజానికి ఆయన రాజకీయజీవితంలో ఏ 'వ్యతిరేకి'నీ హింసించిన, అపకారం తల పెట్టిన సాదృశ్యంలేదు. తమతో విభేదించే వారిని ముప్పతిప్పలుపెట్టే శాడిస్టులు, పిడివాదమాంగర్లు కాంగ్రెస్‌లో కోకొల్లలు! జనార్దనరెడ్డి మాత్రం ఎప్పుడూ, ఎవరికీ నేరుగా అపకారం చేసినట్లు మనం వినలేదు. ప్రత్యర్థుల తప్పులపై ఫిర్యాదుచేసిన సంఘటన సైతంలేదు. అయితే పాముపగతో లోలోపల వుడికిపోయేవారు పైకిసాధుజంతువులలాగా కన్పిస్తారు; తన మనసుకుతగిలిన స్వల్పకష్టాన్ని మాటలరూపంలో వ్యక్త పరచి, ఆవేశం చల్లారినతర్వాత అంతా మర్చిపోయే జనార్దనరెడ్డి విరోధి అయిపోతున్నాడు. ఆయన చేసిన మంచికంటే, ఆయన మాటలే శాశ్వతంగా నిలిచిపోతున్నాయి.

జనార్దనరెడ్డికి పిసిసి పదవి ఇస్తారేమోనని, విమానాలెక్కి ఢిల్లీలోవాలి తమ కొంపలన్నీ అంటుకపోయినట్లు తల్లడిల్లిన కాంగ్రెస్ వాదులెవరినైనా అడగండి- ఆయన వల్ల మీకు జరిగిన అపకారం ఏమిటి? ఎందుకింత ద్వేషం- అని! ఒక్కరూ సమాధానం చెప్పలేరు! అనవసరమైన అపోహలు, అకారణ ద్వేషం, అదుపులేని అసూయతప్ప మరొక కారణం వుండదు.

ఎందరు ఎన్నివిధాల ప్రతిఘటించినా, విరోధించినా కేంద్ర నాయకత్వం ఆయనకు పార్టీపట్ల వున్న విధేయతను గమనించి పదవితో సత్కరించింది. ఇప్పుడు పదవికి రాణింపు రావాలంటే విరోధించిన వారందరినీ విహితులుగా మార్చుకోవడం అవసరం. అందుకు కావలసింది వినయం. జనార్దనరెడ్డికి వున్న గుణద్వయానికి వినమ్రత కలిసి గుణత్రయమైతే ఇక తిరుగే వుండదు.

రాజకీయాలలో మిత్రత్వాలు, శత్రుత్వాలు శాశ్వతంకావు. అది జనార్దనరెడ్డికి అనుభవైక వైద్యమే! పిసిసి అధ్యక్షత

—కొరవ 12వ పేజీలో

# కాలువలు త్రవ్వకుండే సోమశిల ప్రాజెక్టు పూర్తయి రైతుకు ప్రయోజనంలేదు!

పెన్నా డెల్టా ఆధునీకరణ పథకం నిధులులేక ముందమొయ్యడంతో సోమశిల ప్రాజెక్టు ప్రయోజనాన్ని చాలామంది రైతులు పొందలేకపోతున్నారు. సోమశిల ప్రాజెక్టువల్ల నెల్లూరు, కోవూరు డెల్టాలలో నీటిసమస్య అనేదే తొలగిపోవాలి! సంగం, నెల్లూరు ఆనకట్టల క్రింద పాదుదల వున్న వేలాది ఎకరాల ఆయకట్టుకు కనీసం ఒక పంటకాలమైనా ఫిల్లర్ పాయింట్ల అవసరం రాకూడదు.

అయితే ఈ డెల్టాల క్రిందవున్న కాలువలు పూడిపోయి, మరమ్మత్తులు నోచుకోకపోవడంవల్ల వడ్డించిన విస్తరిముందు కూర్చొబెట్టి చేతులు కట్టేసినట్లుంది రైతుల పరిస్థితి. సోమశిల ప్రాజెక్టులో నిల్వచేయగా మిగిలిన నీరే 180 టి ఎం సి ల మేరకు-వృధాగా సముద్రంలో కలిసిపోయినా ఈ రెండు డెల్టాలలోని పెక్కు గ్రామాల చెరువులు వట్టిపోయే వున్నాయి.

నెల్లూరు డెల్టాకు సంబంధించి మరీ గొడ్డుమోతు కాలువ-కృష్ణాపట్నం కాల్వ! దాదాపు ఇరవై కిలోమీటర్ల దూరం పదుల సంఖ్యలో గ్రామాలలో వేలాది ఎకరాం గొంతు తడపాల్సిన ఈ కాలువ దాదాపు పూర్తిగా పూడిపోయింది. దశాబ్దంపైనుంచి రిపేరే లేదు. వెల్లువలొచ్చినప్పుడు చుట్టు ప్రక్కల పొలాలను ముంచెత్తడానికి తప్ప, ఇంకెందుకూ పనికిరావడంలేదిది. ఈ కాల్వ క్రిందవున్న అతిపెద్దచెరువు ముత్తుకూరు. ఎమ్మెల్యే పుణ్యాన కట్టలు, గిట్టలు ఎత్తు చేసిపెట్టి వుంచారు. అయితే ఏమి లాభం? చుక్కనీరు కాల్వనుంచి చెరువుకు పారడంలేదు. దీని క్రింద వున్న ఇతర చెరువుల పరిస్థితి అంతే!

సర్వేపల్లి కాలువక్రింద చెరువుల పరిస్థితి మెరుగ్గాలేదు. అసలు సర్వేపల్లి రిజర్వాయరే పాడుపడిపోతున్నదిగదా! అతి విశాలమైన పల్లూరు చెరువు గడ్డిపట్టిపోయివుంది. సాగుకు ఆక్రమించుకోగా మిగిలిన కొద్దిభాగంలోకూడా నీళ్ళులేవు.

## జిల్లావార్తలు

జాఫర్‌సాహెబ్ కాల్వ కొంత నయం. అయినా అదీ పూడికతో నిండిపోయి, వెల్లువవస్తే పొర్లిపోతుందేమోనని భయమేస్తోంది.

పెన్నా ఆనకట్టలో నాలుగైదడుగుల నీళ్ళుకూడా నిల్వవుండంలేదు. మొత్తం ఇసుక మేటవేసివుంది. కరతుమ్మ అడివి బలిసిపోతున్నది! ఒక్కచెక్కా చదరంగాలేదు. సగంచెక్కలు జారిపడిపోయి, ఆనకట్టలో నిల్చిన కొద్దిపాటి నీళ్ళనుకూడా తోడ్చి పారేస్తున్నాయి.

1981 లో అంజయ్య హయాంలో తలపెట్టి, ప్రారంభించిన కార్యక్రమం పెన్నా డెల్టా ఆధునీకరణ. జాఫర్‌సాహెబ్ కాల్వకు 80 లక్షలతో కొత్తతూములు కట్టడంతప్ప, మరేపనీ సక్రమంగా అమలే జరగలేదు.

—కొరవ 18వ పేజీలో

## నిర్యాణం



కీ. శే. చింతా రాఘవరెడ్డిగారి భార్య

మా తల్లి

## శాయమ్మ

31-10-88 తేది స్వర్గస్తురాలైనది.

## పెద్దకర్మ

12-11-88 తేది శనివారం

ఫ్లాట్ నం. 35, శ్రీనగర్ కాలనీ హైద్రాబాద్‌లోని

మా స్వగృహమున జరుగును.

బంధుమిత్రులు తెలియగోరుతాము.

**చింతా వెంగళరెడ్డి (సి.వి.రెడ్డి)**

డా॥ సరోజనమ్మ-కుమార్తె

కె.వి. రఘునాథరెడ్డి-అల్లుడు, మనుమలు-మనమరాండ్రు.

## నెల్లూరు ముచ్చట్లు

విలక్షకుడు

### జనార్దనరెడ్డి

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎన్. జనార్దనరెడ్డి ఢిల్లీలో వున్నారు; 6 తేది హైదరాబాదు తిరిగివస్తారు. కార్యవర్గ నిర్మాణం పూర్తిచేసిన తర్వాత నెల్లూరు వస్తారట. ఏతేదీ వచ్చేది ఖచ్చితంగా తెలియరాలేదు, బహుశా 10-12 తేదీలమధ్య వుండవచ్చు.

### సహకార మంత్రి

సహకార మంత్రి శ్రీ యతిరాజారావు 2, 3 తేదీలలో నెల్లూరులో పర్యటించారు తెలుగుదేశం శిక్షణాశిబిరాన్ని సందర్శించి కో ఆపరేటివ్ బ్యాంకు చంద్రమోహన రెడ్డిపై విసుర్లువిసిరి వెళ్ళారు.

### సర్వీసుల మంత్రి

రాష్ట్ర ప్రభుత్వ సర్వీసుల మంత్రి శ్రీ దాసరి వీరభద్రరావు 1 తేది కావలికి వచ్చి, వెళ్ళారు.

### గ్యాస్ లారీలో మంటలు- అండర్ బ్రిడ్జి దగ్ధం!


విశాఖపట్నంనుంచి కోయంబత్తూరుకు వెళ్తున్న టి. ఎన్. బి. 8474 నంబరు గ్యాస్ ట్యాంకర్ 2 తేది రాత్రి ఆర్మ కూరు బస్టాండు అండర్ బ్రిడ్జిని గుద్దు కోవడంతో పెద్దఎత్తున మంటలులేచి ఒక రోజంతా ఎక్కడిట్రాఫిక్ అక్కడే బంద్ అయిపోయింది.

రాత్రి 8 గంటల సమయంలో పాత బ్రిడ్జి పైభాగానవున్న గర్డర్‌కు, ట్యాంకర్ పైమూత తగిలింది. ఆ రాపిడికి నిప్పు రవ్వలు లేచి గ్యాసును మండింపచేశాయి. పెద్దశబ్దంతో ట్యాంకర్ పైనున్న వాల్వ్ ఎగిరిపోయింది. కళ్ళుమూసి తెరిచేలోగా విశ్వరూపంలో మంటలు పైకెగసాయి. జరిగింది తెలుసుకుని క్రిందకుదిగి పరుగెత్తేలోగానే డ్రైవరు పెరియస్వామి (37) క్లీనరు కేశవయ్య (19) మంటలలో చిక్కుకుపోయారు. ఆసమయంలో అక్కడే వున్న ఒక రిక్షా ప్రయాణీకుడుకూడా మంటలపాలిన పడ్డారు.

ట్యాంకర్ పైమూత భాగంనుంచి వచ్చిన మంటలు పాతబ్రిడ్జి పైభాగాన్నంతటినీ కాల్చేశాయి. 3 తేది ఉదయం 11 గంటల వరకు ఎన్ని ఫైరింజన్లు పనిచేసినా ఆరలేదు. ఈ వేడికి స్టోన్‌హౌస్‌పేటవైపు రైల్వేలైను మొత్తం రబ్బరుతీగలాగా కరిగి, మెలితిరిగి పోయింది. స్లీపర్లు మసిమసి అయ్యాయి. పైనున్న ఎలక్ట్రిక్ వైరు సైతం కరిగి, ముద్దయిపోయింది. తెల్లవారి రైల్వే అధికారు లందరూవచ్చి, అఘమేఘాలపై పనిచేసి సాయంత్రం 4 గంటలకు రెండోలైనుపై రైళ్ళువదిలారు. దెబ్బతిన్న లైను రిపేరు చేయటానికి నెలపైనే పట్టుందేమో!

ట్యాంకర్‌లోనుంచి మంటలు లేచేసమయంలోనే ఒక ప్యాసింజర్ రైలు బ్రిడ్జిపైకి రాబోతుండిందట. కొందరు విద్యుగుంట యువకులు సాహసంతో దానికి ఎదురువెళ్ళి నిలిపివేశారట. లేకుంటే 'బర్నింగ్ ట్రైన్' సినిమా నిజమైవుండేది! అసలు మంటలు రావడంతప్ప ట్యాంకర్ పేలిపోకపోవడం నెల్లూరు చేసుకున్న అదృష్టం. అదే జరిగి వుంటే అండర్ బ్రిడ్జి నామరూపాలులేకుండా పోవడమేకాదు- ఇటు అటు ఫర్లాంగుదూరం మనుషులు, భవనాలు సర్వనాశనమై పోయుండేవారు.

ప్రమాదానికి గురైన ముగ్గురిలో క్లీనర్ మారత్రిం పెద్దాసుపత్రిలో చనిపోయాడు. తక్కిన ఇద్దరు రావులబ్రిదుకులతో పోరాడుతున్నారు.



గ్యాస్ ట్యాంకర్‌నుంచి వచ్చేమంటలతో తగలబడిపోతున్న బ్రిడ్జి పైభాగం, క్రింద నిప్పులుకక్కుతున్న టాంకర్!

### ప్రిన్సిపాల్ ఉద్యోగ విరమణ

డి. కె. డబ్ల్యు. కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీమతి సి. శారదాదేవి 31 తేది రిటైర్ అయింది. నెల్లూరులో తానున్న కాలాన్ని వివాద రహితంగా, సరళంగా, సరసంగా గడిపిందామె.

తాను తనఉద్యోగం పొడిగింపునుగూర్చి మంత్రి శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడ్ని కోరలేదని; అసలు దానికోసం ఎటువంటి ప్రయత్నమూ చేయలేదని, ఉద్యోగ విరమణకు తాను ఎదురుచూస్తుండినానని ఆమె అన్నది.

### ఉత్తమ విలేఖరికి కావలి సన్మానం

గత సంవత్సరం ఉత్తమ విలేఖరిగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవార్డు నందుకున్న ఉదయం కరీంనగర్ ప్రతినిధి శ్రీ దామెర్ల సాయిబాబాను కావలి వర్కింగ్ జర్నలిస్టుల సంఘం, లయన్స్ క్లబ్‌లు కలిసి సత్కరించాయి. 1 తేది సాయంత్రం జరిగిన ముచ్చటైనసభలో మంత్రి శ్రీ వీరభద్రరావు, ఎమ్మెల్యే శ్రీ అనం రామనారాయణరెడ్డి, మునిసిపల్ ఛేర్మన్ డాక్టర్ ప్రభాకరనాయుడు తదితరులు ఆయన్ను అభినందించారు. సాయిబాబా కావలి వాస్తవ్యుడు.

### కవికోకిల జయంతి

కవికోకిల దువ్వూరు రామరెడ్డి 93 వ జయంతి 9 తేది సా 6-30 గంటలకు టవునుహాలులో జరుగుతుంది. డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారి అధ్యక్షత. డి. కె. డబ్ల్యు. కాలేజి మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శారదాదేవి "మన సహజ సంపద" అను విషయంపై వుపన్యసించెదరు. పుష్కరుడు రామరెడ్డి విజ్ఞాన సమితివారి సన్మానం స్వీకరిస్తారు.

### గ్రామాధికార్ల కేసు

అర్హులైన మాజీ గ్రామాధికారులకు విలేజ్ అసిస్టెంట్ ఉద్యోగాలివ్వే విషయంలో ప్రభుత్వ వైఖరిని సవాల్‌చేస్తూ గ్రామాధికారుల సంఘం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ప్రభుత్వానికి నోటీసు ఇచ్చింది.

ఈ విషయమై చర్చించడానికి 12 తేది మధ్యాహ్నం నెల్లూరు పంచాయితీసులో సమావేశం జరుగుతుందట. మాజీ గ్రామాధికారులందరూ రావాలని పిలుస్తున్నారు- శ్రీ దేవళ్ళ దశరథరామరెడ్డి.

### మరణాలు

పుట్టు కాంగ్రెస్‌వాది, జనాకర్షణీయ

—తరువాయి 8వ పేజీలో

శుభారంభం!

నూతన టి.వి. షోరూము ప్రారంభం!

# వీనా ఎలక్ట్రానిక్స్

16/1087-సి, ట్రంకురోడ్డు, నెల్లూరు.

(అశోకా హోటల్ ఎదురుగా)

5-11-1988 తేది శనివారం ఉదయం 10-40 గంIIకు ప్రారంభం

Authorised Dealers for : **NELCO Blue Diamond** (a Tata Product) T. Vs

&

**BELTEK** a T. V. with I.T.T. (Germany) Technology

A TATA PRODUCT NELCO BLUE DIAMOND

BELTEK

**Avail bumper discount on opening day.**

# • ఉత్తరక్రియలు •

మా యింటి వెలుగు, మా పాలిట ఆశాజ్యోతి



నా భార్య

## గుండాల సుబ్బరత్నమ్మ

26-10-88 తేది పరమపదించినది. ఉత్తరక్రియలు
5-11-88 తేది శనివారం నెల్లూరు చిన్నబజారులో
నా స్వగృహమున జరుగును.

**గుండాల సుబ్బారెడ్డి (బుజ్జిరెడ్డి)**

---

మరుదులు ; చంద్రశేఖర్ రెడ్డి-శ్రీదేవమ్మ; యుగంధర్ రెడ్డి, రఘునాధరెడ్డి, రాధాకృష్ణారెడ్డి,
ఉమామహేశ్వరరెడ్డి, గోపీనాథ్ రెడ్డి.
చిన్నత్త : గుండాల సుబ్బమ్మ; ఆడబిడ్డలు : ఎస్. వి. సుగుణమ్మ, పి. లక్ష్మీకాంతమ్మ, సి. ఉమాదేవి.
తమ్ముళ్ళు : ఆర్. పెంచలరెడ్డి, నారాయణరెడ్డి, దశరథరామిరెడ్డి,
వదినా-మరదళ్లు : దమయంతిదేవి, హైమావతి, డాక్టరు పెంచలమ్మ, సీతమ్మ.
చెల్లెళ్లు : సి. దమయంతి, ఆర్. రాజేశ్వరి,
కొడుకులు-కోడళ్ళు : భాస్కర్ రెడ్డి-పద్మజ, శ్యామ్‌ప్రసాద్ రెడ్డి-శైలజ, సురేష్ రెడ్డి-సుప్రజ, రమేష్ రెడ్డి-నీరజ,
కూతుళ్లు-అల్లుళ్లు : సి. సుదర్శన-సి.ఆర్.కె. రెడ్డి; సిహెచ్. మహాలక్ష్మి-మస్తాన్ రెడ్డి; కె. సంధ్యారాణి-జనార్దన్ రెడ్డి,
పి. సుచిత్ర-రాధాగోపాల్ రెడ్డి; టి. శోభారాణి-అమర్‌నాథ్ రెడ్డి; ఎన్. జ్యోతి-జయచంద్రారెడ్డి;
ఎస్. రేణు-సాయికుమార్ రెడ్డి.
మనుమలు-మనుమరాండ్రు : పద్మజ, హరీష్, వినయ్, ఉదయ్, శ్యాలినీ, శ్యామ్లి, పుష్యమి, పల్లవి, రాజేష్, అనూరాధ,
కిరణ్ కుమార్, రాహుల్, చందన, దీప్తి, దివ్య, ఆదర్శ్, జాహ్నవి, జనని, శుభాష్. సాకేత్ మరియు బంధుమిత్రులు.

ఆంధ్ర రుచులలో తెలుగునాట - మద్రాసు నగరాలలో
కీర్తి పతాకాలను మింటికి ఎగుర వైచిన నామధేయం
బెంగుళూరు నగరంలో కాలిడనున్న శుభతరుణాన

మీకిదే మా సాదర ఆహ్వానం

# నిర్మల రెస్టారెంటు

( వెజిటేరియన్ అండ్ నాన్ వెజిటేరియన్ )

70/1, మిషన్ రోడ్డు :- బెంగుళూరు-27

5-11-88న ఉదయం 8—9 గం॥లు మధ్య ప్రారంభం

ప్రారంభకులు :- శ్రీ పి. బాబుల్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ జనతాపార్టీ అధ్యక్షులు

ముఖ్య అతిథి :- శ్రీ యమ్. చంద్రశేఖర్
కర్నాటక ప్రభుత్వ విద్యాశాఖామాత్యులు

- ఎళ్ళంరెడ్డి ఆదిశేషారెడ్డి
కె. వి. యస్. రాజు

కార్లకు పార్కింగ్ వసతికలదు


Edited, Published & Printed by N. Dolendra Prasad at the Zamin Ryot Press, Nellore - 524 001